క్లుప్తంగా

రంజాన్ 'తోఫా' పంపిణీ

దుమ్ముగూడెం: ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫాను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రంజాన్ గిఫ్ట్ బ్యాగ్‌ల పంపిణీ చేసి, ఇఫ్తార్ వేడుకకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.37 వేల నగదును ముస్లిం పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు రానున్న రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, తహసీల్దార్ ప్రతాప్, సర్పంచ్ సోడి జ్యోతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లంక అబ్బులు, నాయకులు బైరెడ్డి సీతారామారావు,లంక శివ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా తదితరులు పాల్గొన్నారు.

పినపాక: రంజాన్ పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ముస్లింలకు అందించే తోఫాను పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ చేతుల మీదుగా మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ముస్లిం కుటుంబాలకు అందజేశారు. అనంతరం ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ.. ముస్లిం మత పెద్దలు ఇచ్చిన పేద ముస్లింల లిస్టు ఆధారంగా దుస్తులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు వీరభద్రం, బాలకృష్ణ, వైస్ ఎంపీపీ సుబ్బారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, కో–ఆప్షన్ సభ్యుడు జహంగీర్, ఎంపీటీసీ శేఖర్, రెవెన్యూ సిబ్బంది, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చర్ల: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కానుకలను సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ముస్లింలకు అందజేశారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలకు పూర్తి స్థాయిలో రంజాన్ కానుకలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 186 మందికి వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.భరణిబాబు, ఎంపీటీసీ సభ్యులు మడకం పద్మజ, పులిగుండాల సర్పంచ్ సోడి చలపతిరావు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

అశ్వాపురం: ఆర్‌టీసీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఆర్‌టీసీ డిపో మేనేజర్ స్వామి అన్నారు. మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం టీఎస్‌ఆర్‌టీసీ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్‌టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణుగూరు డీఎం స్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్‌టీసీ ద్వారా వికలాంగులకు 50 శాతం రాయితీతో బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మల్లెలమడుగు గ్రామంలో ఈ నెల 19న ఉచిత బస్‌పాస్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సైదులు, నారాయణ, వెంకటేశ్వరరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మణుగూరురూరల్: మణుగూరు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం అడపా వెంకటేశ్వర్లు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల సురేష్, సభ్యులు వలసాల వెంకట రామారావు, గాజుల రమేష్‌కుమార్, బేతంచర్ల వెంకటేశ్వరరావు, ఎడవెల్లి వెంకటయ్య, గువ్వా రాంబాబు, ఊట్కూరు సత్యనారాయణ, మాదాసు సాయిబాబా, గువ్వా రాంబాబు, మేడ నాగేశ్వరరావు, చందు, రంజిత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో..

అశ్వాపురం: మండల కేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద, మిట్టగూడెం క్రాస్ రోడ్డులో అశ్వాపురం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సోమవారం ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు బాణోత్ శారద, పర్శిక రాజమ్మ, ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్, పంచాయతీ కార్యదర్శి కృష్ణచైతన్య, వార్డు సభ్యులు గాదె కేశవరెడ్డి, నవలం అనిల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిరండి

దమ్మపేట: ప్రజాపోరుయాత్రలో భాగంగా నేడు దమ్మపేట గ్రామంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు యార్లగడ్డ భాస్కరరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో భాస్కరరావు మాట్లాడుతూ.. యాత్రలో భాగంగా నేడు దమ్మపేట బాలజీ సెంటర్‌లో సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. సకార్యక్రమంలో నాయకులు ధర్మ, బెజవాడ రాము, దొంగ లక్ష్మీనారాయణ, జాన్‌బీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మె ప్రారంభం

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐకేపీ వీఓఏలు సోమవారం సమ్మె ప్రారంభించారు. వారి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నియోజకవర్గాల్లో ఆయా ప్రాంతాల్లో దీక్షలు మొదలుపెట్టారు. సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులు (సీసీలు)గా గుర్తించడం, కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించడం, ఐడీ కార్డులు మంజూరుచేసి రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించడం వంటివి వారి డిమాండ్లలో ప్రధానమైనవి. వీరి దీక్షలకు పలు పార్టీలు, సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్


బూర్గంపాడు: బూర్గంపాడులో నిరాహారదీక్ష చేస్తున్న వీఓఏలు


చర్ల: దీక్షా శిబిరంలో కూర్చుని సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే వీరయ్య


భద్రాచలంఅర్బన్: సమ్మెలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మిడియం బాబురావు


దుమ్ముగూడెం: సమ్మె శిబిరంలో కూర్చున్న వీఓఏలు


అశ్వాపురంలో నిరసన దీక్ష..


అన్నపురెడ్డిపల్లి: వీఓఏలకు సంఘీభావం తెలుపుతున్న పిట్టల అర్జున్


పినపాక: మండల పరిషత్ కార్యాలయంలో సమ్మె ప్రారంభించిన వీవోఏలు

బీఎల్‌ఓలతో తహసీల్దార్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగరాజు

మణుగూరురూరల్: మణుగూరు తహసీల్‌లో ఓటర్ జాబితాలో సవరణలపై తహసీల్దార్ కె.నాగరాజు సోమవారం బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా బీఎల్‌ఓలు ఇంటింటి సర్వే చేయాలని, వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ ఐటీ మొబైల్ యాప్ ద్వారా నూతన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలన్నారు. ఓటర్ జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులను యాప్ ద్వారా చేసే అవకాశం ఉందన్నారు. అనంతరం ఓటర్ ఐడీ కొత్త మొబైల్ యాప్ గురించి బీఎల్‌ఓలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు శ్రీనివాసరావు, లీలావతి, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: ఓటర్ల నమోదుపై వివిధ పార్టీల నాయకులకు, బీఎల్‌ఓలతో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భద్రకాళి సమావేశమయ్యారు. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన ఓటర్ల తొలగింపుపై అవగాహన కల్పించారు. ఓటర్ల నమోదులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బీఎల్‌ఓలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఆర్‌ఐ మధు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

భద్రాచలంఅర్బన్: రోడ్డు భద్రతకు సంబంధించి వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్పీ పరితోష్ పంకజ్ స్పష్టం చేశారు. ఏఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై పీవీఎస్ రావు తన సిబ్బందితో కలిసి సోమవారం పట్టణంలో వాహన తనిఖీలు చేపట్టారు. నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే ద్విచక్ర వాహనాలు, నంబర్ ప్లేట్లకు స్టిక్కర్లు అంటించిన, నంబర్ సరిగా కనిపించకుండా ఉన్న సుమారు 30, అధిక పెండింగ్ చలనాలు ఉన్న 20, సరైన వాహన పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేసి స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పకుండా సరైన వాహన పత్రాలు, నంబర్ ప్లేట్, లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపొద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని అన్నారు. ఇది మొదటి తప్పుగా భావించి విడిచిపెడుతున్నట్లు తెలిపారు. మరలా ట్రాఫిక్ నియమాలు ఉల్లంగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సై పీవీఎస్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలకు నూతన ప్లేట్‌లను అమర్చుతున్న పోలీసులు

బలోపేతానికి కృషి చేయాలి

అశ్వాపురం: రాజకీయాలకు అతీతంగా నెల్లిపాక సహకార సంఘం బలోపేతానికి పాలకవర్గం, సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేసి సంఘం పూర్వ వైభవం సాధించేలా పాటుపడాలని డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో నెల్లిపాక సహకార సంఘం కార్యాలయంలో సోమవారం సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ నిర్వహించారు. సంఘంలో గత పాలకవర్గం హయాంలో జరిగిన నిధుల దుర్వినియోగం, 51 ఎంక్వైరి, 202122 ఆడిట్‌లో రూ.20 లక్షలు దుర్వినియోగంపై చర్చించారు. పలు అంశాలపై తీర్మానం చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ.. సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగితే సహకార చట్టం ప్రకారం ఎప్పటికైనా బాధ్యుల నుంచి నిధులు రికవరి చేస్తారని, చట్టాల నుంచి ఎవరు తప్పించుకోలేరని స్పష్టం చేశారు. సభలో సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కమటం సురేష్, డైరెక్టర్లు, మొండికుంట సర్పంచ్ మడ్రి మల్లారెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


నల్లజెండాలు, బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు మెండుగా ఉన్నందున కార్మికుల పనివేళలు మార్చాలన్నారు. మణుగూరు ఏరియా పీకేఓసీ–2లో సర్ఫేస్ మైనర్, డ్రిల్ సెక్షన్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నల్లజెండాలతో ప్రదర్శన చేశామని తెలిపారు.

క్వారీల్లో రెస్టు షెల్టర్‌లు ఏర్పాటు, గనులపై వైద్య సిబ్బందిని ఏర్పాటు, ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు,చల్లటి నీరు అందుబాటులో ఉంచడం తదితర వాటిని డిమాండ్ చేశారు. పీకేఓసీ–2లో సర్ఫేస్ మైనర్, డ్రిల్ ప్రైవేటుకు అప్పగించడాన్ని ఏఐటీయూసీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించాలని కోరుతూ ఏరియాలోని అన్ని గనుల్లో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఐటీయూసీ నాయకులు ఎంవి.రాం నర్సియ్య, శ్రీనివాస్, ఆవుల నాగరాజు, సురేందర్, డి.మల్లేష్, సందీప్, పుల్లారావు, సుధా కర్, నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, ప్రసాద్, కార్తిక్, కృష్ణ, రాజేష్, పాపారావు, రాందాస్, కుమారస్వామి, రవిలు పాల్గొన్నారు.

వేలం పాట ఖరారు

దుమ్ముగూడెం: పర్ణశాల పంచాయతీలో మరుగుదొడ్ల నిర్వహణకు గాను సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన వేలం పాట ఖరారైంది. 2023–2024 ఒక సంవత్సరానికి గాను తెల్లం భీమరాజు రూ.65 వేలకు పాటను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాగే ఖాదర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్పీ ఆధ్వర్యంలో దీక్ష

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఎదుట సోమవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలంలో మూడు గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్‌కు సిఫార్సు చేయాలని ఒకరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 45 జీవో ప్రకారం తక్షణమే భద్రాచలంలో గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, పూనేమ్ నాగేశ్వరరావు, తురుషం విజయ,సాయం సన్యాసి, పాయం బాబురావు, కాయం కామేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ దీక్షకు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ తదితరులు మద్దతు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మణుగూరురూరల్: మండల పరిధిలోని విజయనగరం గ్రామంలో ఇటీవల మరణించిన గుండగాని జగదీష్, చిక్కుడుగుంట గ్రామంలో మరణించిన మునిగెల తిరుపతయ్య దశదిన కర్మలను వారి వారి కుటుంబ సభ్యులు సోమవారం నిర్వహించారు. కార్యక్రమాలకు పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై మృతుల చిత్రపటాలకు పూలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, గుండగాని నాగేశ్వరరావు, సతీష్, సాంబయ్య, ఈశ్వర్, బుచ్చిబాబు, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, సాంబ, రమేష్, సురేష్, జగన్, మైబుబ్ పాష, రాజేంద్రప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చెట్ల నీడే ఆశ్రయం


ఎండల ధాటికి చెట్ల నీడను ఆశ్రయించిన పశువులు

అన్నపురెడ్డిపల్లి: రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఈ పెరుగుదలతో ప్రజలతో పాటు మూగజీవాలు సైతం తల్లడిల్లుతున్నాయి. ఉదయం మేత కోసం వెళ్తున్న పశువులు ఎండ తీవ్రంగా ఉండే మధ్యాహ్న సమయానికి రహదారుల వెంట ఉండే చెట్ల నీడకు చేరుతున్నాయి. అన్నపురెడ్డిపల్లి–వెంకటాపురం గ్రామాల మధ్య మధ్యాహ్న సమయంలో ఇలా చెట్ల నీడన ఉన్న పశువులను 'సాక్షి'కెమెరా క్లిక్ అనిపించింది.

ఖాళీ స్థలాలు శుభ్రంగా ఉంచుకోవాలి


మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు

మణుగూరుటౌన్: మణుగూరు మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న స్థలాలను యజమానులు శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మణుగూరు పట్టణ పరిధిలో కొన్ని ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో చెత్తచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉంటున్నాయని, వాటి వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ఇటువంటి ఫిర్యాదులు పట్టణ ప్రజల నుంచి వస్తున్నట్లు ఆయన వెలడించారు. దీనిని దృష్టి ఉంచుకుని పట్టణంలోని ఖాళీ స్థలాలను యాజమానులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిచ్చి మొక్కలు పెరుగకుండా చెత్తచెదారం పడకుండా చూసుకోవాలన్నారు. లేదంటే అధికారులు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆరంభం

మణుగూరుటౌన్: మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామంలో సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో గ్రేడ్ ఏ రకం క్వింటా ధాన్యం రూ.2060లుగాను, గ్రేడ్ బి రకం క్వింటా ధాన్యం రూ.2040లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తాలు లేకుండా తేమ శాతం 16గా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం ఆడిటర్ సుజాత, మణుగూరు రైతు బంధుసమితి అధ్యక్షుడు రామాసాని వెంకటరెడ్డి, పీకేసీఎస్ డైరెక్టర్ మామిడిపల్లి సీతారాములు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిబాబు, టౌన్ పార్టీ అధ్యక్షుడు అడపా అప్పారావు, సొసైటీ కార్యదర్శి జ్ఞానదాస్, తాజుద్దీన్, రాఘవులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

చర్ల: ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు వరాలని, రైతులు రబీ సీజన్‌లో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి లబ్ధి పొందాలని చర్ల ప్రాథమిక వ్యవసాయ సపహకార సంఘం అధ్యక్షుడు పరుచూరి రవికుమార్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని లింగాపురం, దోశిళ్లపల్లి గ్రామాల్లో రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడు ధాన్యానికి క్వింటాకు రూ.2060లు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2040లుగా ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు, లక్ష్మీకాలనీ సర్పంచ్ కనితి బాలకృష్ణ, సహకార సంఘం సీఈఓ ఎస్‌డి.జిలానీ, రైతులు సోడి సత్తిబాబు, కనితి రవీంద్ర, అక్కుపల్లి రంజిత్, కనితి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


దుమ్ముగూడెం: కె లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

దుమ్ముగూడెం: మండలంలోని పెద్దనల్లబల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కె లక్ష్మీపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రేసు లక్ష్మి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు, గౌరారం సర్పంచ్ సోడి జ్యోతి, సొసైటీ సీఈఓ ముత్తయ్య, రైతులు మట్టా గంగరాజు, వీరయ్య, కాక రాంబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన


విద్యార్థులతో మంటలు ఆర్పిస్తూ అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

మణుగూరుటౌన్: మణుగూరు భారజల కర్మాగారం అధికారులతో సోమవారం శ్రీవిద్య విద్యార్థులకు అగ్ని ప్రమాదాల రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెవీవాటర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కేవీ థలా మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా వాటిని ఆర్పాలనే విషయాలను స్వయంగా ప్రాక్టికల్‌గా విద్యార్థులకు వివరించారు. తీసుకోవాల్సిన రక్షణ చర్యలను గురించి వివరించారు. కార్యక్రమంలో హెవీవాటర్ ప్లాంట్ డీజీఎం పీజేవీ సుధాకర్, చీఫ్ ఫైర్ అధికారి కునాల్ లంభాటే, కళాశాల డైరెక్టర్లు బద్దం శ్రీనివాసరెడ్డి, నూకారపు రమేష్, ప్రిన్సిపాల్ విజేందర్, అధ్యాపక బృందం, ఫైర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మరోవైపు మణుగూరు మండలంలోని ఫైర్ స్టేషన్‌లో పనిచేసే ఉద్యోగులు అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని ఇంటింటికి వెళ్లి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ ఉద్యోగులు శేఖర్, వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ.. ఇళ్లలో వంట చేసే సమయంలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలను గురించి తెలిపారు. కార్యక్రమంలో మణుగూరు ఫైర్ సిబ్బందితోపాటు స్థానికులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో అశోక్ నగర్ కొత్త కాలనీ కరకట్టవాసులు, వరద బాధితులు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదల మూలంగా 25 సంవత్సరాల నుంచి ఆ ప్రాంతంలో ఉంటున్న తమను అధికారులు ఖాళీ చేయాల్సిందిగా చెప్తున్నారని వివరించారు. ఇప్పటికే రెండుసార్లు నష్టపోయిన తమకు పోలవరం బ్యాక్ వాటర్ వల్ల మునుగుతున్నామని, కాబట్టి పోలవరం నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజీ తమకూ ఇవ్వాలని కోరారు. స్థానిక అధికారులు తమలో కొంతమంది పేదలను ఏఎంసీ కాలనీ డబుల్ బెడ్రూం ఇళ్లకు తరలించే ప్రయత్నం చేస్తున్నారని, ఆ మేరకు ఒత్తిడి చేస్తున్నారని జేసీ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వరరావు.. బలవంతంగా ఖాళీ చేయించే ప్రసక్తే లేదని సంబంధిత అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పార్టీ పట్టణ కార్యదర్శులకు సభ్యులు వైవి.రామారావు, నిర్వాసితులు ఝాన్సీ, సత్యవతి, పూర్ణ సరోజిని, లక్ష్మి, రామాంజనేయులు. రాజి రమణ తదితరులు పాల్గొన్నారు.


జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కరకట్ట ముంపు బాధితులు

మలేరియా కేసుల సర్వే

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని వలస గొత్తికోయ గ్రామమైన రజబ్‌ఆలీ నగర్‌లో ఎర్రగుంట పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సోమవారం జ్వరలక్షణాలు లేని మలేరియా కేసుల సర్వే చేశారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామంలోని 38 మంది రక్తనమూనాలను సేకరించారు. 22 మందికి ఆర్‌డీటీ(త్వరితగతిన గుర్తించే పరీక్ష)లు చేయగా అందరికీ మలేరియా నెగిటివ్‌గా తేలింది. గ్రామంలోని 8 మంది గర్భిణులను పరీక్షించి, కాన్పులకు ప్రభుత్వ ఆస్పత్రికి రావాలని సూచించారు. దగ్గు ,జలుబు ఉన్న చిన్నారులను పరీక్షించి ఉచితం మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణయ్య, హెచ్ఏలు రాందాసు, కోటేశ్వరరావు ,ఆశాలు సీత, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మండల పరిధిలోని వలస ఆదివాసీ గొత్తికోయ గ్రామమైన పెద్దిపల్లిలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అసింప్టోమిక్ జ్వర సర్వేను నిర్వహించారు. ఈ సర్వేను అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు సందర్శించి ప్రజలకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన 74మంది రక్తనమూనాలను సేకరించి మలేరియా నిర్ధారణ పరీక్షలు చేశారు. పరీక్షల్లో ఏ ఒక్కరికి మలేరియా సోకలేదని తేలింది. కార్యక్రమంలో హెచ్‌వి.పుష్పారాణి, వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, రోజా, రాధ, పుష్ప, మంగ పాల్గొన్నారు.


అన్నపురెడ్డిపల్లి: మహిళకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రియాంక

చర్ల: కొయ్యూరు ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో మండలంలోని క్రాంతిపురంలో వైద్యాధికారి శ్రీధర్ ఆధర్యంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో జ్వరాలతో బాధపడుతున్న 80 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. పరీక్షించిన అనంతరం వీరిలో ఎవరికీ మలేరియా జ్వరాలు లేవని తేల్చారు. సాధారణ జ్వరాలుగా గుర్తించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ హనుమంతరావు, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య పాల్గొన్నారు.